పీరా, టి.టి. సూర్యాపేట, కా॥ ఎస్.ఎస్. అహ్మద్, ఎ.టి.టి. ఒ.ఎఫ్.సి. హైదరాబాద్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. తరపున శుభాభివందనములు. ఈ సమావేశములను జరపడానికి తమిళనాడు కార్యదర్శి, మరియు అధ్యక్షుడు చాలా కృషి చేసినారు వారికి ధన్యవాదములు.

VII. ఐ.డి.ఎ. తగ్గుదల: ఇండెక్స్ ప్రకారము ఐ.డి.ఎ. 117.1562గా నమోదైన ది. అంటే .1562ను .1గా తీసుకుంటే తగ్గుదల 2.4% గా వస్తుంది. కానీ .1562ను .2గా తీసుకుంటే తగ్గుదల 2.3%గా వస్తుంది. 2.4% తగ్గుదలను డి.పి.ఇ. నిర్ణయించింది. గమనించాలి. ఈ తగ్గుదల 01-04-2017 నుండి వర్తిస్తుంది. (119.5-2.4% = 117.1%)

VIII. ఈ మధ్య కాలంలో చాలా ముఖ్యమైన ఆర్డర్లు కార్పొరేట్ ఆఫీసు నుండి వచ్చినవి. వాటిలో ముఖ్యంగా

ఎ) బి.ఎస్.ఎన్.లోని మహిళా ఉద్యోగినులకు చైల్డ్ అడాప్షన్ లీవ్(దత్తతని) 180 రోజులుగా నిర్ణయించినారు. ఈ లీవు దత్తత తీసుకున్నప్పుడు శిశువు వయస్సు ఒక సంవత్సరంలోపు ఉన్నవారికే వర్తిస్తుంది. ఈ ఆర్డర్ తేది. 20-03-2017 నుండి అమలులోనికి వస్తుంది. నెం. 1-13/2016- పి.ఎ.టి. (బి.ఎస్.ఎన్.ఎల్.) తేది. 20-3-2017.

బి) బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు ఎక్సెస్ గా / తప్పుగా పేమెంట్స్ జరిగినచో వాటిని రికవరీ చేయవద్దని డి.ఒ.టి. తేది. 09-09-2016న ఆర్డర్లు ఇచ్చినది. అటువంటి సమస్యలు వుంటే డి.ఒ.టి.కి పంపించాలని తెలియజేసింది. కానీ, తేది. 23-3-2017నాటి ఆర్డరు ప్రకారము అటువంటి కేసులలో సర్కిల్ అధికారి మరియు సర్కిల్ ఐ.ఎఫ్.ఐ.లు ముందుగా పరిశీలించి, అవి న్యాయమైనవా? ఎంత ఖర్చు అవసరం ఉంటుందని తెలుసుకొని, రద్దు చేయాలా వద్దా అని నిర్ధారణ చేసి కార్పొరేట్ ఆఫీసుకు పంపించాలి. అంటే కథ మొదటికి వచ్చింది. నెం. 1-60/2016-పి.ఎ.టి.(బి.ఎస్.ఎన్.ఎల్) తేది. 23-3-2017.

సి) 7వ పే కమీషన్ సిఫార్సుల ప్రకారము డెత్/రిటైర్‌మెంట్ గ్రాట్యుటీపై వున్న సీలింగ్‌ను 20 లక్షలకు పెంచారు. ఇది బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని కార్పొరేట్ ఆఫీసు ఆర్డర్ ఇచ్చినది. ఈ ఆర్డర్లు 1-1-2016 నుండి వర్తిస్తాయి. నెం. 48-11/2017-పి.ఇ.ఎన్.(బి) తేది. 21-3-2017.

డి). టెలికం టెక్నీషియన్ (టి.ఎం) పరీక్ష తేది. 09-7-2017న జరుగును. అప్లికేషన్లు తేది. 01-06-2017 నుండి తేది. 24-06-2017లోగా సమర్పించాలి. జిల్లాల వారిగా ఉన్న ఖాళీలు అధిలాబాద్ -35, కరీంనగర్ -27, ఖమ్మం -29, మహబూబ్‌నగర్ -68, మెదక్ - 22, నల్గొండ - 70, నిజామాబాద్-58, వరంగల్ -10, హైదరాబాద్ -0 ఖాళీలుగా ఉన్న జిల్లాలలోనే ఈ పరీక్ష నిర్వహించబడును.నెం. 7-3/2016-రిక్రూట్, తేది. 5-4-2017. పరీక్షకు ఫీజు పే చేయాలని ఆర్డర్‌లో ఉన్నది. అది సరికాదని కేంద్ర యూనియన్ జి.ఎం. రిక్రూట్‌మెంట్ మరియు డైరెక్టర్ హెచ్.ఆర్.లకు ఉత్తరం వ్రాసి ఫీజ్ లేకుండా పరీక్ష జరపాలని తెలియజేశారు.

9. జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి. కరీంనగర్, అదిలాబాద్, మెదక్, హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి మాత్రమే బ్రాంచి కార్యదర్శుల చిరునామాలు అందినవి. మిగతా జిల్లాల వారు వెంటనే పంపించగలరు. సర్కిల్ కార్యవర్గ సభ్యుల చిరునామాలు కూడా ఇంతవరకు పంపించలేదు.

కావున వెంటనే చర్య తీసుకోగలరు. సర్కిల్ వెబ్‌సైట్‌ను కా॥ఎన్. వెంకటేశ్వర్, ఎ.సి.ఎస్. గారు నిర్వహిస్తున్నారు. నేను తేది. 07-04-2017 నుండి కాచీగూడలోని యూనియన్ ఆఫీసులో వుంటున్నాను. ఇన్ని రోజులు హైదరాబాద్ యూనియన్ ఆఫీసులో వున్నాను. జిల్లా యూనియన్‌కు కృతజ్ఞతలు. ముఖ్యంగా కా॥ రాంబాబు గారు మరియు వారి కుటుంబీకులు నాపై చూపిన ఆధరణ మరువరానిది వారికి కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి
ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్.తెలంగాణ

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్**

**కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. - లాంగ్ లీవ్**